 


# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 30 నవంబర్ 2025


## దావఖానలో.....

# అసలేం జరుగుతుంది...

## రహస్యంగా విచారణ జరిపి నివేదిక ఇవ్వండి .... ఇంటిలిజెన్స్ కు మంత్రి దామోదర హుకుం...!

## ప్రభుత్వ ఆసుపత్రిపై దామోదర దృష్టి



**అందోల్ మేజర్ న్యూస్ :**

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిని మంత్రిగా ఉన్న దామోదర 50 నుండి వంద పడకల ఆసుపత్రిగా మార్చారు. తన ప్రాంత ప్రజలే కాకుండా ఇతర నియోజకవర్గాల నుండి నిత్యం 600 నుండి 800 వరకు రోగులు జోగిపేట ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారు. ఈ క్రమంలోనే అప్పటి మంత్రి గా ఉన్న దామోదర రోగులకు మెరుగైన వైద్యంతో పాటు ఆసుపత్రిలో నాణ్యమైన పరికరాలు అందుబాటులో ఉంచి వైద్యం అందించాలనే ఉద్దేశం సఫలమైంది. ఇంతవరకు బాగానే ఉన్నా 2018 నుండి స్థానిక ప్రజాప్రతినిధి ఆసుపత్రిని పట్టించుకోక పోవడం, తన

మిగతా 2 లో..

## నామినేషన్ల ముగిసింది మొదలైన తాయిలాల పర్వం

**మొదలైన పంచాయతీ ఎన్నికల వేడి**

**అభ్యర్థుల వ్యూహాలు, ఓట్లు రాబట్టే ఆలోచన లు**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగిసింది. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయబోయే అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు.

మిగతా 2 లో..

# విజయానికి వికలాంగత అడ్డు కాదు

## సవ్యాంగులకు దీటుగా దివ్యాంగుల ప్రతిభ...... జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యా



**సంగారెడ్డి,మేజర్ న్యూస్ ప్రతినిధి...**

..దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మహిళా, శిశు, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య

మిగతా 2 లో..

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**రామాయంపేట మేజర్ న్యూస్**

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అన్నారు. శనివారం జిల్లాలోని నిజాంపేట్ మండలం చెల్మెడ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమాదేవి తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం 2025-26 వానకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేసే

మిగతా 2 లో..

## గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష

## జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ సిద్ధతపై వివరించిన అడిషనల్ కలెక్టర్.

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పారదర్శక నిర్వహణకు ఆయా నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు కార్తీక్ రెడ్డి, రాకేష్ లు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శనివారం నాడు గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణపై జిల్లా నోడల్ అధికారులతో సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి,మరియు వ్యయ పరిశీలకులు రాకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన వివిధ ఏర్పాట్లను



మిగతా 2 లో..

# విజయానికి వికలాంగత అడ్డు కాదు







(మొదటి పేజీ తరువాయి..)

అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య క్రీడా పోటీలను ప్రారంభించి పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు సవ్యాంగులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాలలో అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. వికలాంగత విజయానికి అడ్డు కాదని, పట్టుదల ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధించాలని ఉద్బోధించారు. ప్రభుత్వం అందరి కోసం సమాన అవకాశాలు, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్రీడలు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారిలోని ప్రతిభను వెలుగులోకి తెస్తాయని అన్నారు. కార్యక్రమంలో వివిధ క్రీడా విభాగాల్లో జిల్లా వ్యాప్తంగా వచ్చిన దివ్యాంగులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రన్నింగ్, షాట్‌పుట్, వీల్‌చెయిర్ రేస్, ఇండోర్ గేమ్స్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. ఆయా పోటీలను కలెక్టర్ ప్రత్యేకంగా దగ్గరుండి పరిశీలించడంతోపాటు క్రీడా కారులను ప్రోత్స హించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓలలిత కుమారి, యువజన సంక్షేమ శాఖ అధికారి ఖాసిం బే గ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. వసంత్ రావు, అధికారులు, కోచ్‌లు, వాలంటీర్లు, దివ్యాంగులు, జిల్లా దివ్యాంగుల అసో సియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దావఖానలో..... అసలేం జరుగుతుంది...

(మొదటి పేజీ తరువాయి..)

ఇష్టానుసారంగా ఆసుపత్రిలోని సిబ్బంది వ్యవహరించడం, రోగులతో అసభ్యకరంగా ప్రవర్తించడం, ఇ లాంటి అనేక సమస్యలతో ఆసుపత్రి కొట్టుమిట్టాడింది. 2023లో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఆందోల్ శాసనసభ్యులు దామోదర రాజనర్సింహ ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. దీంతో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి 100 నుండి 150 పడకల ఆసుపత్రిగా మార్చారు. అంతేకాకుండా తన సొంత నియోజకవర్గమైన జోగిపేట ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి సాధించారు. ఆసుపత్రిలో సుమారు వెయ్యిమంది రోగులు నిత్యం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వస్తున్నారు. వీరి కోసం ఆసుపత్రిలో సరిపడ వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. అంతేకాకుండా డయాలసిస్ కేంద్రాన్ని అందుబాటులో ఉంచి నిత్యం డయాలసిస్ రోగులకు వైద్యం అందిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వాసుపత్రి పై మంత్రి దామోదరకు ఫిర్యాదులు వెళ్ళగా స్పందించిన ఆయన జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అసలు ఏం జరుగుతుంది, వైద్యుల నిర్లక్ష్యమా? శానిటేషన్ నిర్లక్ష్యమా, లోకల్ లీడర్ల నిర్లక్ష్యమా ప్రతి కోణంలో విచారణ జరిపి తక్షణమే తనకు నివేదిక సమర్పించాలని ఇంటలిజెన్స్ కు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వాసనీయ సమాచారం. దీంతో రంగంలోకి దిగిన ఇంటిలిజెన్స్ పూర్తి నివేదిక మంత్రి దామోదరకు సమర్పించినట్లు తెలిసింది. ప్రభుత్వాసుపత్రిలో శానిటేషన్ కార్మికుల వల్లనే ప్రభుత్వాసుపత్రికి చెడ్డ పేరు వస్తుందని మంత్రికి సూచించినట్లు తెలిసింది. తక్షణమే షానిటేషన్ సిబ్బందిని మార్చి ఇతర శాలిటిషన్ కాంట్రాక్టర్ కు అప్పగించినట్లు తెలిసింది.ం

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలని సమకూర్చాలని తెలిపారు. . అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ప్రతి రోజు సందర్శించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఓ రమాదేవి తహసీల్దార్ రజిని కుమారి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలకుల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

పరిశీలకులకు వివరించారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటితో ముగిసిందని, రేపటి నుండి రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని తెలిపారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున, అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు, ఏర్పాట్ల పురోగతి గురించి పరిశీలకులు ఆయా నోడల్ అధికారులతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయా నోడల్ అధికారులు తమ తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ముగిసింది మొదలైన తాయిలాల పర్వం

(మొదటి పేజీ తరువాయి..)

నామినేషన్ దశ ముగిసిన వెంటనే గ్రామాల్లో అసలు ఎన్నికల తాపత్రయం, వ్యూహాలు, థాయిలాల పర్వం మొదలైంది. వీడని లెక్కలు కులాలు, వర్గాలు, కుటుంబాల ఓట్ల గణాంకాలు ప్రతి అభ్యర్థి తన గెలుపు అవకాశాలను లెక్కలేసుకుంటూ గ్రామంలోని కులాల వారీగా, వర్గాల వారీగా, కుటుంబాల వారీగా ఓట్ల గణాంకాలను పరిశీలిస్తున్నారు. ఓటుకు ఎంత ఇవ్వాలి? ఎవరిని ఒప్పించాలి? ఎలాంటి అంగీకారాలు ఇవ్వాలి? అనే గణితంలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. ఎంత ఖర్చు చేస్తే గెలుస్తాం? ఎలాంటి హామీలు ఇస్తే ఓట్లు వస్తాయి? పాతకాలపు “చివరి రెండు రోజుల్లో డబ్బు%–%మద్యం పంచితే ఓట్లు వచ్చేస్తాయి” అనే పద్ధతులు కాలం చెల్లాయి. ఈసారి గ్రామస్తులు అభ్యర్థుల నుండి అభివృద్ధి హామీలు, గతంలో చేసిన సేవలు, భవిష్యత్తులో చేయగల పనులు గురించి క్లారిటీ కోరుతున్నారు. దీంతో అభ్యర్థులు ఖర్చులు, హామీలు, వ్యూహాలు అనేక కోణాల్లో ఆలోచిస్తూ ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

***రేపటి నుండి గడపగడపకు ఓటు కోసం అభ్యర్థనా***

నామినేషన్ పర్వం ముగియగానే, అభ్యర్థులు రేపటి నుంచే గ్రామంలో ప్రతి ఇంటికీ, ప్రతి ఓటరుకీ చేరి తమకు మద్దతు కోరనున్నారు. హెూటళ్ల దగ్గర, చౌరస్తాల్లో, ప్రత్యక్ష ప్రచారం వేడెక్కనుంది. ఎవరు ఏం హామీ ఇస్తారు? ఎవరి మాట ప్రజలకు నమ్మకం కలిగిస్తుంది? అనే పోటీ అభ్యర్థులను కొత్త పరీక్షకు గురి చేయనుంది.

***ఎవరినీ అదృష్టం వరిస్తుంది?***

గ్రామానికి మొదటి పౌరుడు ఎవరో, సర్పంచ్ కిరీటం ఎవరినీ వరిస్తుందో 11వ తేదీనే తేలనుంది. అందరి దృష్టి ఇప్పుడు అభ్యర్థుల ప్రచారం, ప్రజల స్పందన, చివరి నిమిషం లెక్కలపైనే నిలిచింది. గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది ఇక ఎవరినీ అదృష్టం వరిస్తుందో చూడాల్సిందే.

# రైతులు అధిక లాభాలు పొందాలంటే ఆయిల్ ఫామ్ సాగు చేసుకోండి

## -మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్



**రేగోడుమేజర్ న్యూస్:** ఆయిల్ ఫామ్ తోటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు. శనివారం రేగోడు మండల పరిధిలోని జగిర్యాల శివారులో నాగారం ధన్ రాజ్ యొక్క ఆయిల్ పామ్ తోటను ఆయన పరిశీలించి రైతులను పలు వివరాలు అడిగి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి సౌకర్యం ఉన్న రైతులు పత్తి, వరితో పాటు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా కంపెనీ ప్రతినిధులు ఆయిల్ ఫామ్ గెలలు కొనుగోలు చేస్తారని తెలిపారు. ఒక ఎకరాకు 57 మొక్కలు నాటుకోవచ్చని, ప్రభుత్వం రాయితీపై ఒక్కటి రూ. 20కే అందిస్తోందని చెప్పారు. బింధు సేద్యం పరికరాలపై ఎస్సీ,ఎస్టీలకు 100శాతం, బీసీలకు 90శాతం, మిగతా వారికి 80 శాతం రాయితీ లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మహేష్ ,లీవ్ ఫామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యకర్తలతో కిక్కిరిసిన దీక్ష దివాస్ వేడుకలు






**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లాకంది గ్రామంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో "/దీక్షా దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాలు, దీక్షా దివస్ ఫ్లెక్సీలతో కార్యాలయం ఆవరణ సందడిగా మారింది. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయగా, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కెసిఆర్ ఉద్యమ దశలో తీసిన ఫోటోలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు అంతకుముందు సంగారెడ్డి ఐబీ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో రాష్ట్ర భవిష్యత్తులో ఈరోజు అత్యంత కీలకమైన రోజు తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అని సింహగర్జన చేసిన రోజు ఇదే. కెసిఆర్ అప్పుడు గట్టిగా నిలబడకపోతే నేడు తెలంగాణ రాష్ట్రం ఉండేది కాదు" అని అన్నారు. కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ "నాడు ఉద్యమాన్ని అణచివేయాలని చూసిన కాంగ్రెస్, నేడు అధికారంలోకి వచ్చి కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని చూస్తుంది. చరిత్రను ఎవ్వరూ చెరపలేరు. కెసిఆర్ పేరు తెలంగాణ చరిత్రలో శాశ్వతం. రేవంత్ రెడ్డికి ఉద్యమం గురించి మాట్లాడే అర్హత లేదు" అని మండిపడ్డారు. అతను మరింతగా మాట్లాడుతూ "తెచ్చుకున్న తెలంగాణ పదిలంగా ఉండాలంటే దొంగల పాలన పోవాలి. బిఆర్ఎస్ ఎప్పటికీ ప్రజల పక్షమే నిలుస్తుంది. ఈ అరాచక పాలన ఎక్కువ కాలం నిలబడదు. మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్ మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి, పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, నాయకులు బాలయ్య, మందుల వరలక్ష్మి, డా.శ్రీహరి, ఉద్యమకారులు, మహిళలు, వివిధ నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ కళ్యాణం

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**



మండలంలోని చిన్నచెల్మెడ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం నాడు రేణుక ఎల్లమ్మ కళ్యాణం గ్రామానికి చెందిన కళాలి అడివయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మాజీ ఎంపీటీసీ మంద రాజశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఒగ్గుమోహన్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తుడుం దుర్గయ్య, మాజీ ఉప సర్పంచ్ దత్తు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం పది మేకల మృతి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం మరోసారి ప్రాణ నష్టం మిగిల్చింది. సూర్యాపేట దయానందం చేను వద్ద కట్టేసిన మేకలపై కుక్కలు దాడి చేయడంతో 10 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. జీవనాధారమైన మేకలను కోల్పోయిన రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటం స్థానికులు ఆందోళన చెందేలా చేస్తోంది. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై గ్రామాలలో కుక్కల స్వైర విహారాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఘటనపై అధికారులు వెంటనే పంచనామా నిర్వహించి, బాధిత రైతుకు ప్రభుత్వ తరఫున నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్ర సరి హద్దులో చెక్ పోస్టు ఏర్పాటు..

**న్యాల్కల్ , సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా సరిహద్దుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా న్యాల్కల్ మండలం గణేష్ పూర్ వద్ద హద్నూర్ పోలీసులు శనివారం నాడు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్యం, డబ్బు, ఇతర అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, రూ. 50 వేలకు మించిన నగదును సరైన ఆధారాలు లేకుండా తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని, అత్యవసర అవసరాలకు డబ్బులు తీసుకెళ్లేవారు తగిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. న్యాల్కల్ మండలం కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు ఆనుకొని ఉండంతో ఈ చెక్ పోస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్‌పూర్ , హుస్సెల్లి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్ , ఘాలయ స్వామి, పోలీసులు ఉన్నారు.




# నంది కంది ఆలయ నిర్మాణ వైభవాన్ని ఆస్వాదించిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

## నక్షత్ర ఆకారపు లేఅవుట్, నిష్పత్తులు, క్లిష్టమైన శిల్పాల అధ్యయనం

**పటాన్ చెరు మేజర్ న్యూస్**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మొదటి సంవత్సరం విద్యార్థులు సంగారెడ్డి జిల్లాలోని చారిత్రాత్మక నంది కంది ఆలయానికి స్కెచింగ్ విహారయాత్ర చేసి, దాని నిర్మాణ వైభవాన్ని ఆస్వాదించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, సందీప్ కాసిన మార్గ దర్శకత్వంలో, విద్యార్థులు ఆలయ నక్షత్ర ఆకారపు లేఅవుట్, దాని నిష్పత్తులు, క్లిష్టమైన శిల్పాలను అధ్యయనం చేశారు. ఆచరణాత్మక స్కెచింగ్ ద్వారా డిజైన్ అంశాలను నిశితంగా పరిశీలించడానికి, అర్థం చేసుకోవడానికి, డాక్యుమెంటు చేయడానికి వారిని ప్రోత్సహించారు. ఇది దృశ్య, జ్ఞాపకశక్తిని పదును పెట్టడంతో పాటు, డిజైన్ సున్నితత్వాన్ని బలోపేతం చేసేందుకు దోహదపడింది. విలక్షణమైన రేఖాగణితం, అద్భుతమైన రాతి నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన నంది కంది ఆలయం, సాంప్రదాయ భారతీయ వాస్తుశిల్పంలో రూపం, నిర్మాణం, అలంకారాల సామరస్యాన్ని అర్థం చేసుకోవడానికి స్ఫూర్తిదాయకమైన అభ్యాస వాతావరణంగా తోడ్పడింది. ఈ సందర్శన యువ వాస్తుశిల్పులలో అనుభవపూర్వక అభ్యాసంతో పాటు, వారసత్వ కట్టడాల గొప్పతనాన్ని తెలుసుకోవడానికి ఉపకరించింది. ఇటువంటి క్షేత్ర సందర్శనలు సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించడమే గాక, భారతదేశ సాంస్కృతిక వారసత్వం పట్ల లోతైన అవగాహన, అపేక్షలను పెంపొందిస్తాయని అధ్యాపక సమన్వయకర్తలు అభిప్రాయపడ్డారు. నిర్మాణ సారాన్ని సంగ్రహించగల సామర్థ్యానికి నిదర్శనంగా విద్యార్థుల స్కెచ్ లు నిలవడమే గాక, తరగతి గది భావనలను వాస్తవ ప్రపంచ అన్వేషణతో అనుసంధానించాయి.



# విద్యార్థుల ప్రతిభకు తార్కాణం సైన్స్ ఫెయిర్

# పాఠశాల కరెస్పా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో దీక్ష



**జిన్నారం మేజర్ న్యూస్:**

సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో శాస్త్రీయ,సృజనాత్మకత వెలికి తీయడం కోసమేనని శ్రీ వాగ్దేవి హై స్కూల్ నిర్వాహకులు ఎ. ఉదయభాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారంలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించేందుకు సైన్స్ ఫైయిర్ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని ఉదయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. శ్రీ వాగ్దేవి హై స్కూల్ లో విద్యార్థులు అనేక విభాగాల్లో తయారు చేసిన వివిధ రకాల నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నమూనాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్లోరియస్ పాఠశాల నిర్వాహకులు జి.సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో ఇలాంటి వైజ్ఞానిక విషయాలు తెలుసుకుని వాటిని గురించి వివరించడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకత వెలికితీయడం సైన్స్ ఫెయిర్ ఉద్దేశం అని ఆయన తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను వారి వారి తల్లిదండ్రులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులతో ఏర్పాటు చేసిన అంగడి విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.కృష్ణ కిషోర్, ఇంఛార్జి గిరిజ, ఉపాధ్యాయుల బృందం దత్తాత్రేయ, శైలజ, చందనా కుమారి, అనూష, రాజ్యలక్ష్మి, గిరిజ, రాణి, అనూష, ఫూల్ కుమారి, సహాయకులు లావణ్య, రూప తదితరులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన దీక్ష దివస్ వేడుకలు



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణంలో శనివారం దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు ఆదేశాల మేరకు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా దీక్ష దివస్ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పటాన్ చేరు కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ వేడుకలను పార్టీ పెద్దల ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ప్రజల ఆశయాల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో దీక్షల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. యువతకు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేయడం దీక్ష దివస్ లక్ష్యమని అన్నారు.ఉద్యమ నాయకుల త్యాగాలు ఎప్పటికీ మరచిపోవలేనివ్వని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రజా సంక్షేమ పథకాల అమలులో అగ్ర గ్రామీ గానే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తొంటా అంజయ్య, వెంకటేశం గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, మణిక్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, భరత్, శ్రీనివాస్ యాదవ్, మాధురి పృధ్వీరాజ్, శ్రీధర్ గౌడ్ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## తునికళ్ల తండా పంచాయతీ ఏకగ్రీవం

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

కంది మండలంలోని తునికెళ్ల తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి కిషన్ నాయక్‌ను తండావాసుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉపసర్పంచ్‌గా అంబర్‌సింగ్ ఎంపికయ్యారు.గ్రామాభివృద్ధి కోసం రూ.20 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాయకులు గ్రామస్తుల సమక్షంలో ప్రకటించారు.

## రాజ్యాంగ దినోత్సవ వ్యాసరచనలో మెరిసిన విద్యార్థులు



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణంలోని ఉన్నత పాఠశాల లోని విద్యార్థుల్లో రాజ్యాంగం పై అవగాహన పెంపొందించేందుకు ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాధురి పృధ్వీరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీల్లో చూపిన ప్రతిభ అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విభిన్న పాఠశాలల నుండి ఎంపికైన 180 మంది విద్యార్థులకు బహుమతులు అందజేస్తాం అని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో పాఠశాలల పాత్ర ప్రశంసనీయమన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తూ మరింత ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని ఆయన ప్రోత్సహించారు. రాజ్యాంగ మందించే హక్కులు బాధ్యతలను సరిగా అర్థం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వ్యాసరచన విజేతల్ని అభినందించి అధికారులు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులను ఘనంగా సత్కరించామని తెలిపారు.

## వేస్ట్ పికర్స్‌కు వృత్తి భద్రతుఆరోగ్య బీమా కల్పించేందుకు నమస్తే సర్వేకు మెడ్వాన్ శ్రీకారం.

**సంగారెడ్డి మేజర్ న్యూస్. (కలెక్టరేట్)**



సంగారెడ్డి జిల్లాలో వ్యర్థాలను సేకరించే కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఎస్ జె ఇ) ఆధ్వర్యంలో అమలవుతున్న నమస్తే (వేస్ట్ పికర్స్) పథకం కోసం సర్వే నిర్వహణకు మెడ్వాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ సర్వే కోసం వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం శనివారం మెడ్వాన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వేస్ట్ పికర్స్‌కు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య బీమా, సామాజిక రక్షణ కల్పించడమే పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నమస్తే పథకం ద్వారా వ్యర్థాల సేకరణ, విభజన, రవాణా, ప్రాసెసింగ్, పారవేయడం వంటి పనుల్లో ఉన్న వారికి శ్రేయస్సు చర్యలు చేరేలా సర్వే కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.అర్హతల విషయంగా ఆయన వెల్లడిస్తూ18 ఏళ్లు పైబడిన, పి ఎఫ్/ఇ ఎస్ ఐ లేని, కనీసం 6 నెలలుగా వ్యర్థాల సంబంధిత పనుల్లో ఉన్నవారు సర్వేకు అర్హులని తెలిపారు. పథకం మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ఆధారపడినవారూ ప్రయోజనాలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు. ఈ సర్వే పూర్తిగా స్వచ్ఛందంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.సంగారెడ్డి జిల్లాలోని 8 మున్సిపాలిటీలలో నమస్తే సర్వే చేపట్టనున్నట్లు మెడ్వాన్ అధికారులు వెల్లడించారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాజు హైమ, మెడ్వాన్ కోఆర్డినేటర్లు హఫీజ్, స్వప్న, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వేస్ట్ పికర్స్‌కు వృత్తి భద్రతుఆరోగ్య బీమా కల్పించేందుకు నమస్తే సర్వేకు మెడ్వాన్ శ్రీకారం.



**సంగారెడ్డి మేజర్ న్యూస్. (కలెక్టరేట్)**

సంగారెడ్డి జిల్లాలో వ్యర్థాలను సేకరించే కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఎస్ జె ఇ) ఆధ్వర్యంలో అమలవుతున్న నమస్తే (వేస్ట్ పికర్స్) పథకం కోసం సర్వే నిర్వహణకు మెడ్వాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ సర్వే కోసం వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం శనివారం మెడ్వాన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వేస్ట్ పికర్స్‌కు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య బీమా, సామాజిక రక్షణ కల్పించడమే పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నమస్తే పథకం ద్వారా వ్యర్థాల సేకరణ, విభజన, రవాణా, ప్రాసెసింగ్, పారవేయడం వంటి పనుల్లో ఉన్న వారికి శ్రేయస్సు చర్యలు చేరేలా సర్వే కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. అర్హతల విషయంగా ఆయన వెల్లడిస్తూ 18 ఏళ్లు పైబడిన, పి ఎఫ్/ఇ ఎస్ ఐ లేని, కనీసం 6 నెలలుగా వ్యర్థాల సంబంధిత పనుల్లో ఉన్నవారు సర్వేకు అర్హులని తెలిపారు. పథకం మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ఆధారపడినవారూ ప్రయోజనాలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు. ఈ సర్వే పూర్తిగా స్వచ్ఛందంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలోని 8 మున్సిపాలిటీలలో నమస్తే సర్వే చేపట్టనున్నట్లు మెడ్వాన్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాజు హైమ, మెడ్వాన్ కోఆర్డినేటర్లు హఫీజ్, స్వప్న, వాలంటీర్లు పాల్గొన్నారు.

# దొంగల పాలన పోవాలి

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

కంది గ్రామంలోని బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో “దీక్షా దివస్” కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాలు, దీక్షా దివస్ ఫ్లెక్సీలతో కార్యాలయం ఆవరణ సందడిగా మారింది. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయగా, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కెసిఆర్ ఉద్యమ దశలో తీసిన ఫోటోలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. అంతకుముందు సంగారెడ్డి ఐబీ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను







సన్మానించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ“తెలంగాణ ఉద్యమ చరిత్రలో, రాష్ట్ర భవిష్యత్తులో ఈరోజు అత్యంత కీలకమైన రోజు. తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో అని సింహగర్జన చేసిన రోజు ఇదే. కెసిఆర్ గారు అప్పుడు గట్టిగా నిలబడకపోతే నేడు తెలంగాణ రాష్ట్రం ఉండేది కాదు” అని అన్నారు. కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ “నాడు ఉద్యమాన్ని అణచివేయాలని చూసిన కాంగ్రెస్, నేడు అధికారంలోకి వచ్చి కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలని చూస్తుంది. చరిత్రను ఎవ్వరూ చెరపలేరు. కెసిఆర్ పేరు తెలంగాణ చరిత్రలో శాశ్వతం. రేవంత్ రెడ్డికి ఉద్యమం గురించి మాట్లాడే అర్హత లేదు” అని మండిపడ్డారు. అతను మరింతగా మాట్లాడుతూ “తెచ్చుకున్న తెలంగాణ పదిలంగా ఉండాలంటే దొంగల పాలన పోవాలి. BRS ఎప్పటికీ ప్రజల పక్షమే నిలుస్తుంది. ఈ అరాచక పాలన ఎక్కువ కాలం నిలబడదు. మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే” అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి, పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, నాయకులు బాలయ్య, మందుల వరలక్ష్మి, డా. శ్రీహరి, ఉద్యమకారులు, మహిళలు, వివిధ నియోజకవర్గాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఫీల్డ్ విజిట్ ప్రయోగికం జ్ఞానం....



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

విద్యార్థులకు ఫీల్డ్ విజిట్ ద్వారా ప్రయోగిక జ్ఞానం పెంపొందిస్తాయని స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు పంజాల ప్రశాంత్ గౌడ్ అన్నారు. కుకునూరుపల్లి మండలం చిన్న కిస్టాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. విద్యార్థులను గ్రామపంచాయతీ పోస్ట్ ఆఫీస్ అంగన్వాడి దేవాలయాలు చర్చి మసీదు వంటివి ముఖ్యమైన గ్రామ సంస్థల వద్దకు తీసుకువెళ్లి సమాజానికి అందించే సేవలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎంతో అవసరం ఇలాంటి ఫీల్డ్ విజిట్ విద్యార్థులకు జీవనానికి దగ్గరగా ఉన్న అనుభవాన్ని అందించే విషయం మీద స్పష్టమైన అర్థాన్ని కల్పిస్తాయని అన్నారు.

## పౌరుల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. శనివారం మండలంలోని వల్లంపట్ల, బైరాన్ పల్లి గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ పౌర హక్కులకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరు అంటరానితనం నిషేధించాలని కులమత బేధాలు లేకుండా చూడాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఎండి ప్రహిముద్దీన్, ఎండి అన్వర్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, గ్రామ పాలన అధికారులు వెంకటేష్, సమ్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజున నామినేషన్ల కోసం పోటీదారుల రద్దీ

**కంది మేజర్ న్యూస్.**

కంది మండలం, కవలం పేట గ్రామ పంచాయతీ లో ఎన్నికల నామినేషన్ల చివరి రోజున కౌలంపేట్ క్లస్టర్ కార్యాలయంలో భారీ రద్దీ కనిపించింది. సర్పంచ్, వార్డు మెంబర్ పదవులకు పోటీ పడే అభ్యర్థులు పొడవాటి క్యూలైన్లలో నిలబడి బారులు తీరాల్సి వచ్చింది. సమయం సాయంత్రం 5కి దగ్గరపడుతుండగా, నామినేషన్ పత్రాలు స్వీకరించే ప్రక్రియను రిటర్నింగ్ అధికారి వేగంగా చేపట్టడం లేదని కొందరు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు.



# కోలాహలంగా నామినేషన్లు....

## భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వచ్చి నామినేషన్ల సమర్పణ...



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు శనివారం చివరి రోజు కావడంతో పెద్ద శంకరంపేట లో ఆయా గ్రామాల నుండి ఆయా పార్టీలకు సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులు భారీ సంఖ్యలో నామినేషన్లు సమర్పించారు... పేటలో మధ్యాహ్నం నుండి పేట పట్టణ పురవీధుల గుండా ఆయా పార్టీల కార్యకర్తలు నాయకులు సర్పంచుల అభ్యర్థులు వార్డు మెంబర్ల అభ్యర్థులు భాజా భజంత్రీలతో బాణాసంచా కాలుస్తూ.. ఆయా పార్టీల జెండాలను చేత పట్టుకొని ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు.. పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టగా నామినేషన్లు సమర్పించడానికి అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే ఎంపీడీవో కార్యాలయం లోనికి అనుమతించారు.. పేట మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీల నుండి అధిక సంఖ్యలో ఆయా పార్టీల అభ్యర్థులు సర్పంచ్ వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్లను దాఖలు చేశారు..



# చివరి రోజు నామినేషన్ల హడావుడి...

## చివరి క్షణాల నామినేషన్ల రష్...
## ఎన్నికల వాతావరణంలో చివరి రోజు నామినేషన్ల హెూరా హెూరి...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు మండల పరిధిలోని నందిగామ, భానూర్ ,క్యాసారం మూడు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా శనివారం చివరి రోజు కావడంతో నామినేషన్లు జోరుగా వేశారు. మూడు గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు మొత్తం సర్పంచ్ అభ్యర్థి గా 13 మంది సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. మరియు వార్డు సభ్యులు 126 మంది సభ్యులు నామినేషన్లు వేసినట్లు అధికారులు తెలిపారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎన్ యోగి బాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రకాష్, ఎంపీడీవో యాదగిరి, తాసిల్దార్ రంగారావు పర్యవేక్షణలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది.





# విద్యార్థులకు పరిశు భ్రమైన నీరు అత్యవసరం :

**తూప్రాన్ మేజర్ న్యూస్**



మున్సిపాలిటీ పరిధిలోని ఎంపియుపిఎస్ రావెల్లి పాఠశాల లో జి ఎం ఆర్, వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్ వో ప్లాంట్ అందజేయగా ఎం ఈ వో పర్వతి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల అవసరాలను గుర్తిస్తూ సేవా కార్యక్రమాలు చేపడ్తున్న జి ఎం ఆర్, వరలక్ష్మి ఫౌండేషన్ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, బాధ్యులు మహేష్ కుమార్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, అమరవాణి, రూప, సంధ్యారాణి పాల్గొన్నారు.

# ఇమాంపూర్ గ్రామంలో ప్రజా బాట విద్యుత్ అధికారులు

**తూప్రాన్ మేజర్ న్యూస్**



తూప్రాన్ తూప్రాన్ మండలం ఇమాంపూర్ గ్రామంలో మంగళవారం విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టారు, ట్రాన్స్ ఫార్మర్ దగ్గర పొదలను ఆయన తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు, ఈ సందర్భంగా డివిజన్ అధికారి డి ఈగారత్మంత్ రాజ్ ,విద్యుత్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిశీలించినందుకు సిఎండి ఆదేశాల మేరకు వారంలో మూడు రోజులు శనివారం మంగళవారం విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని ప్రజా బాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు, ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏ ఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ అధికారులు సహదేవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు,

# నామినేషన్లు వేసిన అభ్యర్థులు

**రేగోడు మేజర్ న్యూస్:**

పండగ వాతావరణం తలపించేలా నామినేషన్ లు మండలంలోని సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ అభ్యర్థులు నామినేషన్లను మండల కేంద్రమైన రేగోడు లోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం భాజా భజంత్రీలతో, టపాసులు కాల్చుకుంటూ ఓటర్లను కలుసుకుంటూ పండగ వాతావరణం తలపించేలా నామినేషన్లను వేశారు.



సూర్య
ఆదివారం 30 నవంబర్ 2025

# కేసీఆర్ త్యాగం కృషి మరువలేనిది

## మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు . పద్మ దేవేందర్ రెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కెసిఆర్ త్యాగం కృషి మరువలేనిదని దీక్ష దివాస్ తెలంగాణ మలి విడత ఉద్యమంలో చరిత్రక ఘట్టం అని. మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు . పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమం శనివారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన దశా దిశను మార్చిన అపురూప గట్టమే దీక్ష దివస్ అని మెదక్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ మలివిడత ఉద్యమ చరిత్రలో దీక్షా దివస్ ఒక మహత్తర ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కేసీఆర్ చేసిన త్యాగం, కృషి ఏనాడూ మరువలేనిది. 'కేసీఆర్ సచ్చుడో%ౌ% తెలంగాణ వచ్చుడో' అన్న ధృఢ సంకల్పంతో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రజా ఉద్యమానికి నూతన దిశను చూపింది" అని గుర్తుచేశారు.అరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష సాకారానికి ఆ దీక్ష బలమైన ఆయుధంగా నిలిచిందని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాలన్నీ ఏకమై ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి అండగా నిలిచాయని గుర్తు చేశారు. సబ్బండ వర్గాలను ఒకతాటిపైకి తీసుకువచ్చి, ఉద్యమానికి మలుపుతిప్పిన రోజు నవంబర్ 29 ఎప్పటికీ చారిత్రాత్మకంగా నిలుస్తుంది. ఈ దినం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా అందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు..తెలంగాణ నలు దిక్కులను ఏకం చేసిందే దీక్షాబి దివాస్ అని కొనియాడారు. 11 రోజుల కఠోర దీక్షకు దక్కిన ఫలితమే తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు.2009 నవంబర్ 29 చరిత్ర మలుపు తిప్పిన రోజు.. చారిత్రాత్మక రోజు అని అన్నారు. నవంబర్ 29 కేసీఆర్ దీక్ష ఫలితం, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం అని పేర్కొన్నారు. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 లేదు.. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 లేదని అన్నారు.జూన్ 2 లేకపోతే తెలంగాణ ఎక్కడిది రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎక్కడిది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పీఏసిఎస్ చైర్మన్ సిహెచ్.హనుమంత్ రెడ్డి,జిల్లా నాయకులతో కలసి జిల్లా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఉద్యమం నాటి ఫోటో



ఎగ్జిబిషన్ ప్రారంభించి నాయకులు కార్యకర్తలతో తిలకించారు. మెదక్ జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసిలు,ఎంపీపీలు,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్ లు ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ,వార్డు సభ్యుల పదవులు వేలం వేస్తే చట్టరీత్య క్రిమినల్ కేసులు

**నేటి నుండి రెండో విడత నామినేషన్**

**ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి**

**రామాయంపేట, నిజాంపేట్ మండలాలలో రెండో విడత నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్ల పరిశీలనలో కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**





**రామాయంపేట మేజర్ న్యూస్ ,**

రామాయంపేట,నిజాంపేట మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్ ఈరోజు పూర్తవుతుందని , జిల్లాలో 492 గ్రామ పంచాయతీల మొదటి విడతగా 27 నవంబర్ నుంచి 29 నవంబర్ వరకు నామినేషన్ ప్రక్రియ మొదలైంది అన్నారు. మొదటి విడతలో 160 గ్రామ పంచాయతీలకు, 1402 వార్డులకు నామినేషన్ చివరి రోజు కావడం తో అధికార్లు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్ స్వీకరించాలన్నారు. నేటి నుంచి రెండో విడతగా 8 మండలాలలో 149 గ్రామ పంచాయతీలకు,1290 వార్డులకు నామినేషన్ ప్రక్రియ మొదలు కాబోతుందన్నారు . నేటి నుండి డిసెంబర్ రెండు వరకు నామినేషన్ ప్రక్రియ ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అర్హత గల అన్ని పత్రాలు సమర్పించాలన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులకు కుల సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులు సర్టిఫికెట్లు ఆలస్యం అయితే నామినేషన్ ఫామ్ లో పార్ట్ 3 లో అభ్యర్థుల వివరాలు పొందుపరిచే అవకాశం కూడా ఉందన్నారు. అభ్యర్థులందరూ నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలని ఎన్నికల ఖర్చులన్నీ నూతన బ్యాంక్ అకౌంట్ తోనే లావాదేవీలు జరగాలన్నారు . బ్యాంక్ అధికారులకు పోస్టల్ అధికారులకు కూడా ఒక్కరోజులోనే బ్యాంక్ అకౌంట్,పోస్టల్ అకౌంట్ ఇవ్వాలని ఆదేశించమన్నారు. సర్పంచి, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీలకు ఎలాంటి బకాయి ఉండకుండా నోడ్యూ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. సర్పంచు వార్డు పదవులకు లాంటి వేలం పాటలు పెట్టరాదు అన్నారు. పోటీచేసిన అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామన్నారు. ప్రజాస్వామ్యం లో పోటీ అవసరమని, పోటీ ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పవచ్చని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలో తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ రజనీకుమారి ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# తొలి యువ మహిళా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి

## 27ఏళ్లకే జిల్లా కాంగ్రెస్ కమిటీ పగ్గాలు పట్టిన ధైర్యవంతురాలు



**తూప్రాన్ మేజర్ న్యూస్**

గజ్వేల్ నియోజకవర్గం లో దేశంలోనే తొలి యువ మహిళా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి 27ఏళ్లకే జిల్లా కాంగ్రెస్ కమిటీ పగ్గాలు పట్టిన ధైర్యవంతురాలు అని ఆమెకు ప్రజల పట్ల, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల పట్ల నిబద్ధత కలిగి సేవలు అందించాలని, కాంగ్రెస్ పార్టీ పట్టిష్టతకు తండ్రిని మించిన తనయిగా ఎదగాలని ఆకాంక్షించారు. వీరనారి అంక్షా రెడ్డి మహిళా శక్తిగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంక్షా రెడ్డిని కలిసిన తూప్రాన్ ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన వీరనారి ఆంక్షా రెడ్డి గారిని తూప్రాన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల బృందం గజ్వేల్ లో కలిసి ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం భవ్యంగా జరిగింది. జర్నలిస్టులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళా నాయకత్వానికి ప్రాధాన్యతనిచ్చే పార్టీగా నిలుస్తుందని, ఆ దిశగా ఆంక్షా రెడ్డి వంటి ధైర్య వంతమైన యువ నాయకురాలు డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం పార్టీకి బలం చేకూర్చే అంశమని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ఆమె పోషిస్తున్న పాత్ర ఆదర్శనీయమని, కొత్త బాధ్యతల్లో మరింత ప్రజలకు చేరువ అవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను గుర్తుచేస్తూ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరాములు, శివశంకర్ గౌడ్, పెద్దిగారి నగేష్ గుప్త, భాస్కర్ గౌడ్ ,తీగుళ్ళ నాగరాజు, చెలిమెల రామస్వామి, వెంకటోల్ల శివకృష్ణ గౌడ్, నవీన ,సర్గల స్వామి గడ్డం ప్రశాంత్ కుమార్, నడిపల్లి వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు కుకునూరుపల్లి విద్యార్థులు ఎంపిక....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**




సిద్దిపేట్ ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ అండర్ 19 జూనియర్ బాలుర విభాగంలో గౌతమ్ కుమార్ బంగారు పతకం జిషాన్ అలీ వెండి పతకం బాలికల విభాగం నుండి భానుప్రియ వెండి పథకం సాధించారు. మరియు హర్షిత్ వర్షిత క్యంస పథకాలు సాధించారు. సీఎం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ఎంఈఓ బచ్చల సత్తయ్య పిడి రాజకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రామచంద్రపూర్ సర్పంచ్ ఏకగ్రీవం....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**





గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నుండి గ్రామాల్లో రసవత్తంగా రాజకీయాలు నెలకొన్నాయి. కుకునూరుపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామపంచాయతీ పోటీ లేకుండానే ఏకగ్రీవంగా గ్రామ ప్రజలు సర్పంచు ను శనివారం ఎన్నుకున్నారు. గ్రామంలో సుమారుగా 274 ఓటర్లు ఆరు వార్డులు ఉన్నాయి. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అదే గ్రామానికి చెందిన రెడ్డబోయిన రాధిక శ్రీనివాస్ ముందుకు రావడంతో దీంతో పార్టీలకు అతీతంగా రెడ్డబోయిన రాధిక శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు గ్రామ పెద్దలు ప్రజలు పేర్కొన్నారు. మండలంలోనె తొలిసారి రామచంద్రపుర్ ఏకగ్రీవం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా రెడ్డబోయిన రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు.

# నలుగురు సర్పంచులు ఏకగ్రీవం..







**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట మండలంలో మొత్తం 27 గ్రామపంచాయతీలు ఉండగా నాలుగు గ్రామపంచాయతీలకు శనివారం సాయంత్రం వరకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో దాదాపు సర్పంచ్ గా ఏకగ్రీవం కానున్నాయి.. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఇసుక పాయల తండాకు చెందిన దేవ సోతో కవిత.. సంగారెడ్డి పేట గ్రామానికి చెందిన పి బాలమణి.. మాడ్ షీట్ పల్లి గ్రామానికి చెందిన గాజు కుమార్.. గట్టు కింది తండాకు చెందిన మనోవత్ రాజు లు ఏకగ్రీవ సర్పంచులుగా ఎన్నిక కానున్నారు...








# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది...

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి... ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య...

**అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్**

అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సుద్దాల బిక్షపతి ఉద్యోగ విరమణ పొందుతున్నారు. ఆయనను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శాలువాతో సన్మానం చేసి కృత్తతలు తెలిపారు. బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, ఎందరో విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేదే ఉపాధ్యాయులే అని కొనియాడారు. మీరు చేసిన సేవలు, మార్గదర్శకత్వం విద్యార్థులకు ఎంతో సహాయపడుతాయని అన్నారు. మీరు నేర్పించిన విషయాలు విద్యార్థులకు జీవితకాలం గుర్తుండిపోతాయని కొనియాడారు. అనంతరం బిక్షపతి గీతాంజలి లకు చైర్మన్ వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లు కూర రగోత్తం రెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, మాజీ ఎంపిటిసి చంద్ర సాగర్, విద్యార్థులు ఉన్నారు.

